## శ్రీనివాస్ రెడ్డికి పరామర్శ



**నవతెలంగాణ -ఆలేరురూరల్**

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం లో ఏకు పెద్ద లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్ గౌడ్ పరామర్శించి రగడ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోరుగా ఎల్లేష్ ,ఆడెపు వెంకన్న సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రమశక్తి అవార్డు అందజేత

**నవతెలంగాణ -ఆలేరురూరల్**



రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రమ శక్తి కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మండలం లోని మందనపల్లి గ్రామ వార్డు సభ్యులు పెయింటర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్ శ్రమశక్తి అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కిషన్ కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ సంఘ జిల్లా మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తమ్మకు నివాళులర్పించిన ముదిరెడ్డి



**నవతెలంగాణ-కట్టంగూర్**

మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మోసంగి అంజయ్య సతీమణి, సీపీఐ(ఎం) శాఖ సభ్యురాలు మొసంగి ముత్తమ్మ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మి నారాయణ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, గంజి మురళిధర్, దండేంపల్లి సత్తయ్య, దండేంపల్లి సరోజ, మండల కమిటీ సభ్యులు యన్న నర్సిరెడ్డి, చిలుముల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, గుడుగుంట్ల రామక్రిష్ణ, గోలి స్వామి, కారింగు రమణ, గుండమళ్ళ బిక్షం, బొప్పని రాములు, అవుట అంజయ్య, ధరణబోయిన సైదమ్మ పాల్గొన్నారు.

## ప్రగతి భవన్, సెక్రటేరియట్ కడితే ..

# తెలంగాణ వెలిగిపోతున్నట్టా?

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్**

ప్రగతి భవన్, సెక్రటేరియట్ కడితే తెలంగాణ వెలిగిపోతున్నట్లా? అని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 47వ రోజు మంగళవారం యాదగిరిగుట్టలోని గౌరవపల్లి, మాసాయిపేట, సైదాపురం, మీదుగా సాగింది. మాసాయిపేటలో ఆయన మాట్లాడుతూ అన్ని సమస్యలకు పరిష్కారం ప్రత్యేక రాష్ట్రమే అని కలలు కన్నామన్నారు. తెలంగాణ ప్రజల బాగు కోసం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ కు మెజారిటీ లేకపోయిన దేశంలో అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ బిల్లు పాస్ చేయించాం, అంతే తప్ప ప్రతిదానికి రాజకీయాలు చేసే నైజం కాంగ్రెస్ కు లేదన్నారు. ఆలేరు పట్టణంలో ఎంఏ ఎంఈడి చేసిన బాలరాజు, ఎమ్మెస్సీ ఫిజిక్స్ చదివిన సత్యనారాయణ లు టీఆర్ఎస్ పరిపాలనలో ఉద్యోగం లేక బట్టలు ఐరన్ చేసుకుని బతుకుతున్నామని చెప్తే కండ్లు చెమ్మగిల్లాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే వస్త్రాలు తయారు చేసే నూలు పై రాయితీ వస్తుందని ఆశించాం కానీ కెసిఆర్ ప్రభుత్వం నాలుగు శాతం పనులు వేస్తుండగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 18 శాతం జీఎస్టీ విధిస్తున్నదని నేత కార్మికులు ఆవేదన చెందుతున్నారని



తెలిపారు. యాదగిరిగుట్ట-రాజాపేట రోడ్డు ఆనాడు కాంగ్రెస్ పార్టీ వేసిందే, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రోడ్డుకు మరమ్మత్తు చేయకపోవడంతో గతుకులమయమైన రోడ్డుపై ప్రయాణించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవాదుల నీళ్లను తపాసుపల్లి ప్రాజెక్టు ద్వారా ఆలేరుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డిజైన్ చేయగా ప్రభుత్వం మారడంతో ఆలేరుకు దక్కాల్సిన తపాసుపల్లి నీళ్లను మంత్రి హరీష్ రావు సిద్ధిపేటకు తరలించుకుపోయిండన్నారు. బీఆర్ఎస్ పరిపాలనలో విసిగి వేసారి పోయిన ప్రజలు రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి పోరాడుతామని ప్రజల భరోసా ఇస్తున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేటలో కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, పిసిసి మాజీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు, మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య ,

**రఘునాథపురం లోసీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర**

**రాజాపేట:** మండలంలోని రఘునాథపురం గ్రామంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మంగళవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా చేనేత కార్మికుడైన ఆడెం శివ తమ ఇబ్బందులను చెప్పాకున్నాడు. అదేవిధంగా తన మర మగ్గం వద్దకు తీసుకెళ్లి బట్టలు నేయడాన్ని చూపించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నేత కార్మికులను ఆదుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ,మాజీ ఎమ్మెల్యే నగేష్, కల్లూరి రామచంద్ర రెడ్డి, మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, పంచ వీరారెడ్డి, సిరి వేరుబాలరాజ్ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల రైతులను ఆదుకోండి

- రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల

**నవతెలంగాణ-నకిరేకల్**

అకాల వర్షాలకు నష్టపోయిన నిమ్మ, మామిడి పండ్ల తోటల రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అకాల వర్షాలకు నేలకొరిగిన పండ్లతోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి లక్షలాది రూపాయలు వెచ్చించి పండ్లతోటలను సాగు చేయగా అకాల వర్షాలతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం గమనించి వారికి భరోసా కల్పించే విధంగా ఎకరాకు కనీసం రూ.50వేల నష్టపరిహారంగా అందించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు యనాల కృష్ణారెడ్డి, ప్రతినిధులు మర్రి వెంకటయ్య, రాచకొండ వెంకట్‌గౌడ్, రైతులు వెంకట రంగారెడ్డి, లక్ష్మి నర్సు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధైర్య పడొద్దు

- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**నవతెలంగాణ -ఆలేరుటౌన్**



ఆలేరు నియోజకవర్గంలో వర్షాల కారణంగా పంట నష్టం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆధైర్య పడొద్దని ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించానని రైతులకు భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం సమస్య గురించి డీఆర్‌డీఓతో తాను మాట్లాడానని పేర్కొన్నారు. ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు రైతులు తీసుకోవాలని పేర్కొన్నారు. వెంట వెంటనే లారీలను పంపించి కొనుగోళ్లు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. హమాలీల కొరత కనిపిస్తుందని పేర్కొన్నారు. బయటి రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులు ఈ సీజన్లో ఇంకా రాలేదని, రైస్ మిల్లర్ ద్వారా తెలుస్తుందని తెలిపారు. హమాలీ కార్మికులు ఎక్కడున్నా ఈ సమయంలో రైస్ మిల్లర్లను సంప్రదించాలని కోరారు. కావలసినంత పని ఉందని రైతులను ఆదుకునేందుకు హమాలీ కార్మికులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.



## ధాన్యం ఎగుమతులను త్వరగాపూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నవతెలంగాణ-అర్వపల్లి**

ఐకేపీకేంద్రాల్లో ధాన్యం ఎగుమతులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం రాశులను పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. నిర్వాహకులు స్థానిక అధికారులను, మిల్లర్లను, రైతులను, లారీ యజమానులను సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఆయన వెంట డీఏఓ రామారావునాయక్, ఏఓ శశిధర్‌రెడ్డి, అధికారులు, ఐకేపీ నిర్వాహకులు ఉన్నారు.

## 'తొలిమెట్టు'బస్సును జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్



**నవతెలంగాణ -భువనగిరిరూరల్**

తొలిమెట్టు కమ్యూనిటీ వాలంటీర్లకు హైదరాబాద్ లో జరుగుతున్న సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఇదే విధంగా అన్ని కార్యక్రమాలలో ముందుంటూ జిల్లాను అన్ని రంగాలలో ముందుంచాలని కోరారు. విద్య శాఖకు రాబోయే విద్యాసం" లో కూడా సపోర్ట్ చేస్తూ ఎండాకాలంలో మే నెల మొదటి వారంలో నిర్వహించే సమ్మర్ స్కూల్ అండ్ సమ్మర్ క్యాంప్స్ లో పాల్గొని పిల్లలకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, సూపరింటెండెంట్ కృష్ణా రెడ్డి, సెక్టరియల్ అధికారి ఆండాలు, జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ్, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తొలిమెట్టు కమ్యూనిటీ మూమెంట్ జిల్లా కోఆర్డినేటర్ సరగడ కరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

**అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తు గడువు పొడిగింపు**

ప్రభుత్వ ఉత్తర్వులు నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు దరకాస్తులు సమర్పించడం కోసం ప్రభుత్వం మే నెల 31 వ తేది వరకు గడువు ను పొడగించినట్లు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీ కరణకు గతం లో 2014 జూన్ 2 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 2 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెల 17న ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేందని పేర్కొన్నారు. నూతనంగా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించినది, 2020 జూన్ 2 సంవత్సరం నాటికి ప్రభుత్వ స్థలాలో నివాస గృహములు, నివాసేతర కట్టడాలు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, అందుకు సంబంధిత డాక్యుమెంటరీ ఆధారాలతో సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా మే 31 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## మండలాలను సస్యశ్యామలం చేసేందుకే లిఫ్టులు

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**నవతెలంగాణ-చందంపేట**

చందంపేట, నేరడుగొమ్ము మండలాలను సస్యశ్యామలం చేసేందుకు అంబ భవాని, పొగిళ్ళ, కంబాలపల్లి లిఫ్టులను ప్రభుత్వం మంజూరు చేసిందని దేవరకొండ శాసన సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా చందంపేట మండలం పొగిళ్ళ గ్రామంలో రూ. 34లక్షల అభివృద్ధి పనులకు,కంబాలపల్లి గ్రామంలో రూ.70లక్షల అభివృద్ధి పనులకు,పాత కంబాలపల్లి గ్రామంలో రూ.45లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ గోపిరాం, ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్, జడ్పీటీసీ నేనావత్ బుజ్జిలచ్చిరం,మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య,ఏర్పుల గోవింద్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచులు జాటవత్ రోజారవి నాయక్,మద్దిమడుగు రవి, ఎంపీటీసీ రమావత్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

**బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత**

గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో బీటీ రోడ్డులకు మర్మత్తులు చేస్తున్న పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి వచ్చే రోడ్లను బిటి రోడ్లు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతి చందు నాయక్, జడ్పీటీసీ నేనావత్ బుజ్జిలచ్చిరం, మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, ఏర్పుల గోవింద్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచులు జాటవత్ రోజారవి నాయక్, మద్దిమడుగు రవి, ఎంపీటీసీ రమావత్ బేబీ, రమావత్ మోహన్ కృష్ణ, గన్నెబొయిన మల్లేష్ యాదవ్, బెజవాడ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్**

ప్రాచీనకళలను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బంగారు నంది అవార్డు గ్రహీత యాదగిరి కోరారు.ఆదర్శ కళా నిలయం హైదరాబాద్ వారిచే 2023జాతీయ బంగారు నంది అవార్డు గెలుచుకున్న భాషపల్లి యాదగిరిని నెమ్మికల్ కళాకారులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రదర్శించడం ద్వారా భారతీయ సంప్రదాయాలు సాంస్కృతిక వృద్ధి చెందుతుందన్నారు.కళలను ప్రోత్సహించి కళాకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలని తెలిపారు.కళలద్వారానే పురాతన కథలు, పురాణాలు ముందు తరాలకు ఆదర్శంగా నిలబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి దంపతులను పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, ఏలే నారాయణ, బెల్లంకొండయాదగిరి, వేల్పుల వెంకన్న, పందిరి కృష్ణారెడ్డి, బొల్లెపాక సైదులు, అద్దంకి ఆశీర్వాదం, పెరం బాలస్వామి ముత్తయ్య, జలగం సైదులు, పేర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ బ్రహ్మచారికి ఉగాది పురస్కారం



**నవతెలంగాణ-సూర్యాపేట**

జిల్లాకేంద్రంలో ఆంధ్రప్రభ ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్న మదూరి బ్రహ్మచారి ఉగాది పురస్కారం అందుకున్నారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకేంద్రం రెవెన్యూ కల్యాణ మండపంలో తెలుగు జర్నలిస్టు సంక్షేమసంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల ఉత్తమ జర్నిస్టులకు ఉగాదిపురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. అక్షర అస్త్రాలతోసమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వహిస్తున్న పాత్రికేయులను తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 23 విభాగాలలో 25 మంది జర్నలిస్టులను ఎంపిక చేసి వారితో పాటు మరో ఐదుగురు సీనియర్ జర్నిలస్టులకు ఉగాది పురస్కారాలు అందించారని ఆయన విలేకరులకు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసారావు, గుంటూరు మాజీ జెడ్పి చైర్మెన్ పాతూరి నాగభూషణం,చేతుల మీదుగా షీల్డ్, శాలువాతో సన్మానించారు.రూ. 5వేల చెక్కుతో పాటు అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ శ్రమను గుర్తించి ఎంతో ప్రేమతో ఉగాది పురస్కారం అందించడంతో పాటు ఆర్థికంగా రూ.5 వేల చెక్కు అందించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురులో తాను సూర్యాపేట నుండి ఎంపిక కావడం చాలాసంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తెలుగు జర్నలిస్ట్ సంక్షేమసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు, ఉపాధ్యక్షులు పొన్నెకంటి శ్రీనివాసా చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలెం పాటి శ్రీనివాసారావు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బ్రహ్మచారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టపల్లి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలి

- ఎమ్మెల్యేలు సైదిరెడ్డి. మల్లయ్యయాదవ్

**నవతెలంగాణ-మఠంపల్లి**



రెండుతెలుగు రాష్ట్రాల్లో పేరుగాంచిన శ్రీమట్టపల్లి లక్ష్మీనరసింహ ఆలయాన్ని నూతనంగా ఏర్పడిన కమిటీ తోడ్పడాలని హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి,బొల్లంమల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుండి అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఇకముందు అభివృద్ధి చేస్తూనే ఉంటామన్నారు. కమిటీసభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, కంబాల రామయ్య,ఎస్.ఫణికుమార్, గుండా కొండల్‌రెడ్డి, జల్లా ప్రకాష్, వాసిరెడ్డి కోటేశ్వరమ్మ,మన్నెం శేషరెడ్డి, బానోతుఅలీ,గోలి శ్రీను, పులిపాటి నరసింహ, కండే వెంకటేశ్వర్లు, విజయకుమార్, ఎక్స్ అఫీషియోసభ్యులుగా తూమాటి శ్రీనివాసచార్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-నూతనకల్**

ఇటీవల మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన బొడ్డు గురువమ్మ, ఆలేటి భిక్షం అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాలనుసారం కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి మృతుల కుటుంబసభ్యులకు వేర్వేరుగా సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కిలోల బియ్యం, బీఆర్ఎస్ మండల నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5వేలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్‌రెడ్డి,శ్రీహరి, వెంకన్న, మల్లయ్య, గాలయ్య, నాగిరెడ్డి సింహాద్రి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి నల్లగొండ యువతరం యాప్ ప్రారంభం



**నవతెలంగాణ-నల్లగొండ**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరోద్యోగుల యువతి, యువకుల సౌకర్యార్థమై నల్లగొండ యువతరం యాప్‌ను ప్రారంభించ బోతున్నట్లు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి తెలిపారు. ఈనెల 7న స్థానిక టీఎన్జీవోస్ భవనంలో ర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిరుద్యోగులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. మంగళవారం మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలన్న సూచనలు, సలహాలు రావడంతో చక్రవర్తి ఈ-లెర్నింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెఇపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వచ్చే రెండు నెలల వరకు గ్రూపు పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర లకు అర్థమెటిక్, రీజనింగ్పై శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మునాను వెంకన్న, దుబ్బ అశోకసుందర్, శ్రీనివాస్ గౌడ్, హన్ను పాల్గొన్నారు.

## గ్రంథాలయాల టాయిలెట్లకు నిధులు మంజూరు

- గ్రంథాలయ చైర్మెన్ మల్లికార్జున్‌రెడ్డి

**నవతెలంగాణ-నల్లగొండ**



నల్లగొండ జిల్లా పరిషత్ నుండి జిల్లాలోని ఆరు శాఖాల గ్రంథాలయాలకు మెదటివిడతగా తొమ్మిది లక్షల రూపాయాలు మంజూరయ్యాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆరు గ్రంథాలయాలకు నిధులు మంజూరు ఉత్తర్వులను జిల్లా పరిషతు చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి నుండి సంస్థ చైర్మెన్ రేగట్టేకు అందజేశారు. త్వరలో మిగతా పన్నెండు శాఖా గ్రంథాలయాలకు నిధులు మంజూరు చేయనున్నట్లు జిల్లా పరిషతు చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి తెలిపారు. నిధులు మంజూరైన ఆరు గ్రంథాలయాల్లో త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు రేగట్టే అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలు గ్రంథాలయ సెస్సు జమచేయకపోవడం వలన ఇబ్బందుల ఎదురవుతున్నాయిని తెలిపారు. గ్రంథాలయాలపైన మక్కువతో ప్రజాప్రతినిధులు గ్రంథాలయాల అభివృద్ధికి సహరించడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు .

## ఆర్థిక సహాయం అందజేత

**నవతెలంగాణ- రాజాపేట**

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో కుందనపల్లి బిక్షపతి ఇటీవల మృతిచెందారు. కుటుంబానికి ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ , సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ , %దీక్షా% గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, భోగ రాజు, గుర్రం సిద్ధి రాములు,నల్ల అశోక్, కట్కం చిన్న వెంకటేశం,బత్తెం సిద్ధిరాములు, బత్తేం బాలరాజు, కలకుంట్ల కరుణాకర్, డీలర్ పోచయ్య, బత్తాయి బలరాం, బల్ల మురళి,కుందనపల్లీ నర్సింహులు, వడ్లకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల అమలులో పాలకులు విఫలం

నవతెలంగాణ-చిట్యాల



కార్మికులకు భారత రాజ్యాంగం ఎన్నో చట్టాలను, హక్కులను కల్పించినప్పటికీ పాలకులు వాటిని అమలు పర్చటంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలలో సోమవారం రాత్రి ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిపిన మేడే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు లడే రాములు, ఐతరాజు నర్సింహ గ్రామశాఖ నాయకులు లడే శ్రీను, పేర్వారం రాములు, ఖలీల్, పొట్లపల్లి చంద్రయ్య, ఏర్పుల చంద్రయ్య, సత్తయ్య, తిమ్మయ్య, నరసింహ,మల్లమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



నల్లగొండ మున్సిపాలిటీ 08 వార్డ్ లాయిస్ నగర్‌కి చెందిన బత్తుల వెంకటమ్మ, 20 వార్డ్ పెద్ద బండ చెందిన కొడుదల కళ్యాణి కుటుంబానికి రూ.10 వేల చొప్పున రెండు కుంటుంబాలకు రూ.20వేలు ఆర్థిక సాయం మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డున స్వామి, తూటుపల్లి శ్రీను, బొడ్డుపల్లి రవి, అల్లి సుభాష్ యాదవ్, 20 వార్డ్ అధ్యక్షులు జక్కల సత్తయ్య, గడగొజు శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు



కేతపల్లి

నవతెలంగాణ-కేతపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కేతపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరాహార దీక్షను సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గత మూడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కారించడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారని వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) కేతపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, పంచాయతీ కార్యదర్శులు పరమేష్, కృష్ణయ్య, నాగార్జున, హరీష్, సంతోష్, ప్రవీణ్, సైదులు, రాంప్రసాద్, రాధిక, విజయ, నాగమణి పాల్గొన్నారు.

**నల్లగొండ రూరల్ :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె 5వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరానికి హాజరై వారు మద్దతు ప్రకటించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించి సమ్మె



నల్లగొండ రూరల్

విరివింపజేయాలని , లేనిపక్షంలో పంచాయతీ కార్యదర్శులకు అండగా ప్రజలను సమీకరించి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజిత, అజయ్, వెంకన్న, రాజశేఖర్, జానకి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** 2019 డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసులు రెగ్యులర్ చేసి పే స్కేల్ అందజేయాలని ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన శాంతియుత నిరావధిక సమ్మె మంగళవారం ఐదో రోజుకు చేరింది. ఈ సమ్మెకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గ ప్రసాద్ సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడారు. ప్రోబేషనరీ పిరియడ్ మూడు సంవత్సరాలు మాత్రమే అని నియామకపు నోటిఫికేషన్లో పేర్కొని మరో సంవత్సరం పొడిగించి నేటి వరకు రెగ్యులర్ చేయకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె మంగళవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరాన్ని



నార్కట్‌పల్లి

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశం, ఔరవాణి గ్రామ సర్పంచ్ మాధగోని అండాలు నరసింహగౌడ్, చౌడంపల్లి సర్పంచ్ దుబ్బ మధు, చిన్నారాయణపురం సర్పంచ్ కొత్త నరసింహ, దాసరి గూడెం సర్పంచ్ ఉప్పుల అనంతలక్ష్మి రామ్‌రెడ్డి, షేరు బావిగూడెం సర్పంచ్ ఇందిరా సత్తిరెడ్డి, కాలం సుభాష్‌రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు షణ్ముఖరెడ్డి హాజరై వారికి సంఘీభావం తెలిపారు.

**నల్లగొండ:** తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతి



నల్లగొండ

సెక్రటరీలను తక్షణమే క్రమబద్ధీకరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు కేవీపీఎస్, విద్యావంతుల వేదిక, టిపివైఎస్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, కోట్ల అశోక్‌రెడ్డి, రాజశేఖర్, ప్రవీణ్, వెంకన్న, సుజిత్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

- రూ.23 లక్షల సొత్తు రికవరీ
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కే.అపూర్వరావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన రైసుమిల్లు డ్రైవర్ బత్తుల కిరణ్ అలియాస్ సాయిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారని ఎస్పీ కే.అపూర్వారావు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు మంగళవారం ఉదయం 6.30 గంటలకు ఈదులగూడ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్నాడు. అతన్ని విచారించగా బత్తుల కిరణ్ అలియాస్ సాయి చందంపేట మండలం కంబాలపల్లి అని తెలిపాడన్నారు. ప్రస్తుతం రైసు మిల్లు డ్రైవర్, కార్మికుడిగా పని చేస్తున్నట్టు మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్‌లో నివాసం ఉంటున్నాడని తెలిపారు. సంవత్సరం నుండి మిర్యాలగూడ పట్టణంలోనే ఇండ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేస్తున్నట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. మిర్యాలగూడ వన్ టౌన్‌లో ఐదు, టూటౌన్ పరిధిలో ఆరు దొంగతనాలు చేసినట్టు తెలిపారు. గతంలో పేకాటలో టూటౌన్‌లో అరెస్టు అయ్యాడని, చిల్లకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో సారా కేసులో నిందితుడని పేర్కొన్నారు. నిందితుడి నుండి 335 గ్రాములు(33.5తులాలు)బంగారు నగలు, రెండు కిలోల వెండి ఆభరణాలు, పల్సర్ బైకు, దొంగతనానికి ఉపయోగించిన ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. మిర్యాలగూడ డీఎస్పీ పీ.వెంకటగిరి పర్యవేక్షణలో విజయవంతంగా దర్యాప్తు వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ పీ.రాఘవేందర్, ఎస్ఐలు బీ.శీనునాయక్, ఎస్.కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఎస్.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ మండలం సైదులు, పీ.నాగరాజు, ఎం.రామకృష్ణ దొంగను పట్టుకున్నందుకు అభినందించారు.

# అభివృద్ధితోనే చేరికలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు సమర్ధంగా అమలు చేస్తున్నందునే ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి చెందిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబెర్ కుంచం అలివేలు సైదులు, బండారు ప్రవీణ్ కుమార్, కొమ్మనబోయిన శంకర్, కొమ్మనబోయిన జానయ్య, జాజుల శ్రీను, కాపర్తి ప్రసాద్, చెట్టుపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ చెట్టుపల్లి జానయ్య పాల్గొన్నారు.

**అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించండి**

నకిరేకల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు స్థానికులు, వ్యాపారస్తులు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో రూ.26 కోట్లతో సాగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా రోడ్డు మధ్యలో నుంచి 50 ఫీట్ల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు. రోడ్లపైకి ఉన్న నిర్మాణాలు, దుకాణాలు ఇళ్ల స్లాబుల ముందు భాగాలు తొలగింపు ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మతోన్మాదాన్ని తిప్పికొడదాం.. దేశాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-నల్లగొండ



మేడే స్ఫూర్తితో మతోన్మాదాన్ని తిప్పికొడదాం..దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి సలీం, జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 47, 42 వార్డు ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అనంతల శంకరయ్య అరుణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులు రక్త తరపనం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాంచి కార్మిక చట్టాలను రద్దుచేసి దుర్మార్గమైన నాలుగు బిల్లు కోడులను తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేదని, సమ్మె చేసే హక్కు లేదని అనడం అన్యాయం అన్నారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేస్తు కార్మిక వర్గం పై, మధ్య తరగతి వర్గం పై, పేదలపై ముప్పేట దాడి చేస్తుందన్నారు. మరో ప్రక్క మతాల మధ్య ఘర్షణలు పెట్టి దేశాన్ని అల్ల కల్లోలం చెయ్యాలని కుట్రలు పన్నుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కుట్రలను దేశ ప్రజలు మేడే స్ఫూర్తితో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్ల మహేష్, సీనియర్ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, శాఖ కార్యదర్శి కారంపూడి రాము, సహాయ కార్యదర్శి మాటూరు సునీత, చిన్నపాక మంజుల మాటూరి నరేందర్, బుజ్జ సైదులు, రాగి రవికుమార్, జి పద్మ, స్వరూప, వనిత, నరసింహారావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మెకు సర్పంచుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నాలుగు సంవత్సరాలు ప్రోబేషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మెలో మంగళవారం కళ్ళకు గంతలు కట్టుకొని తమ 5వ రోజు సమ్మెను కొనసాగించారు. సమ్మె కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని న్యాయబద్ధమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించి రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యదర్శుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించి తమ వంతుగా రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంగోనిచెర్వు సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, తాళ్ల వెల్లెంల సర్పంచ్ జనగామ రవీందర్, బోయగుబ్బ సర్పంచ్ కంచర్ల సునీత వెంకట్ రెడ్డి, వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, వెంబావి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, పిట్టంపల్లి ఉపసర్పంచ్ మెట్టు పరమేష్ మరియు వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రయివేటు పాఠశాలల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రయివేటు పాఠశాలల డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఆర్డీవో సురేష్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ శ్రీనువాస్, నల్లగొండ ప్రైవేట్ స్కూల్ యజమాన్యం, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, డివిజన్ ప్రెసిడెంట్ శ్యాం సుందర్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పోలోజు నాగేంద్రబాబు, ప్రైవేట్ స్కూల్ యూనియన్ మెంబర్స్ నల్లగొండ అధ్యక్షుడు వల్కి బాలరాజు, ఉపాధ్యక్షులు భీమనపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి బండారు నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలం మాధవరం(కలాన్) గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మెన్ మామిడి తేజస్వి, సర్పంచ్ జెర్రిపోతుల మంజుల చంద్రమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, రైతు బంధు సమితి జిల్లా నాయకులు జేరిపోతుల చంద్రమౌళి, ఎంపీటీసీ జనార్ధన్, ఉపసర్పంచ్ మోదుగు అశోక్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి వెంకన్న, నాయకులు నోముల యాదయ్య, నోముల శ్రీనివాస్, చింతల శంకర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో మంగళవారం మే డే వేడుకలు సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి గువ్వల అంజయ్య, గువ్వల గూగుల్ యాదగిరి, వెంకటయ్య, వలపట్ల వెంకన్న, చింతమల్ల రాములు, ఎస్కే. షమీం, కోడదల వెంకన్న, ఎర్ర ప్రమీల, దేవరకొండ భద్రమ్మ, లలితా, సులోచన, శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**విద్యుత్ శాఖలో...**

విద్యుత్‌శాఖ ఆర్టిజన్ కార్మికుల ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజనల్ ఆఫీసులో మంగళవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ ఏడీ వేణుగోపాల్, డివిజన్ ఏఈ వెంకటరెడ్డి, మోతిలాల్, శ్రీకాంత్‌రెడ్డి, కార్మిక నాయకులు ఆనంద్, వెంకటరత్నం, దైద రవీందర్‌రెడ్డి, పీ.కృష్ణయ్య, హరి, మధు, గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.



## వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర వీవోఏల సమ్మె మంగళవారంతో 17 రోజుకు చేరింది. సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షురాలు జిల్లా పుష్ప దానియేలు, పద్మ, యాదమ్మ, సంతోషి, రేణుక, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి కృషి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చెయ్యనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి నిధుల నుండి మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక లక్ష యాభై వేల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని, గ్రంథాలఅభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎంపీపీ సూది నరేందర్‌రెడ్డికి గ్రంథాలయ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దుబ్బాక పావని శ్రీధర్ యాదవ్, పుల్లెంల ముత్తయ్య, సర్పంచులు అలుగుబెల్లి సత్తిరెడ్డి, ఇందిరా, కొత్త నరసింహా, కోపుల్ల రాంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దోసపాటి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జాతీయస్థాయి ఐఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు సత్తా చాటి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని ఆర్సీఓ షకీన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునసాగర్ బాలుర కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులు, మూసి ప్రాజెక్ట్ జూనియర్ బాలుర కళాశాల నార్కెట్‌పల్లి నుండి నలుగురు మంది విద్యార్థులు, కొల్లి ముంతల పహాడ్ బాలుర కళాశాల దేవరకొండ నుండి నలుగురు విద్యార్థులు, తుమ్మడం దామరచర్ల బాలికల కళాశాల మిర్యాలగూడ నుండి ఆరుగురు విద్యార్థులు, మునుగోడు బాలికల కళాశాల ఒక్కరు, అనంతగిరి బాలికల కళాశాల కోదాడ నుండి ఒక్కరూ అర్హత సాధించారని తెలిపారు. నాగార్జునసాగర్ నుండి ఏ.రాము అనే విద్యార్థి అత్యధిక మార్కులు సాధించారని పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆర్సీఓ అభినందనలు తెలిపారు.

## 'నవతెలంగాణ' కథనానికి స్పందన

- ధాన్యం కొనుగోలు షురూ..
- మూడు లారీల్లో 2,500 బస్తాల ధాన్యం తరలింపు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అక్కినపల్లి ఐకేపీ కేంద్రంలో గత వారం రోజులుగా వరి ధాన్యం కొనుగోలు నిలిపివేయడంతో సోమవారం నవతెలంగాణ దినపత్రికలో సారూ మా వడ్లు ఎందుకు కొనరు అనే శీర్షికతో ప్రచురితమైన కథనంతో జిల్లా యంత్రాంగం మండల యంత్రాంగం కదిలి ఆ కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించి మంగళవారం ఆ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు. 2,500 బస్తాలను తూకం వేసి మూడు లారీల్లో మిల్లులకు తరలించారు. రైతుల గోసపై నవతెలంగాణ ప్రత్యేక కథనం రాసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు ప్రారంభం అయ్యేవిధంగా కృషి చేసినందుకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కథనాన్ని స్పందించి కొనుగోలు ప్రారంభించినందుక అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



సారూ మా వడ్లు ఎందుకు కొనరు.?

## ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అవంతిపురం మార్కెట్ యార్డ్‌లో ఉన్న పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు వరికుప్పలు మొత్తం కూడా తడిసి మొలకలు ఎత్తి రైతన్నలు అంతా కూడా గోడు వెలబోసుకున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తుందన్నారు. వర్షాలు వస్తున్నట్టు ముందస్తుగా తెలుస్తున్నప్పటి కూడా వరికుప్పలకు ప్రభుత్వం తార్పల్లిలో ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే తడిసిన ధాన్యానికి కాంటాలు వేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనక పోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తలకొప్పుల సైదులు, పొలగాని వెంకటేష్‌గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమూద్‌గౌస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, అజయ్, శ్రీనివాస్, రవి, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు మృతి

నవతెలంగాణ-నల్లగొండ

భార్యాభర్తల గొడవలల్లో మధ్య ఒకరు పురుగుల మందు తాగి, మరొకరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మంగళవారం జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వన్ టౌన్ సీఐ రౌతు గోపి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 11వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన చల్ల సుదర్శన్ (31) పట్టణంలోని ఓ ప్రయివేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. గత సంవత్సరం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన యువతీతో వివాహమైంది. గత నెలలో భార్యాభర్తల మధ్య తగాదాలు రావడంతో ఏప్రిల్ 1న అతని భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో మనస్తాపం చెందిన సుదర్శన్ అదే నెల 11న పురుగుల మందు సేవించాడు. చికిత్స నిమిత్తం అతనిని ఆసుపత్రికి తరలించగా సుదర్శన్ చికిత్స పొందుతూ మే 1 అర్ధరాత్రి మృతి చెందాడు. మృతిని సోదరుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా అక్కలాయగూడెం ప్రాంతానికి చెందిన పసుపులేటి చిట్టయ్య (50) సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఇతని భార్య హిమబిందు నీటిపారుదల శాఖ ఎస్ఎల్బీసీ నల్లగొండలో పనిచేస్తున్నారు. వీరిద్దరికీ గత కొంతకాలం నుండి మనస్పర్ధాలతో గొడవలు రావడంతో తెల్ల వారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి పాప బాబు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## భూమి క్రమబద్ధీకరణకు మరోనెల గడువు పొడగింపు

• కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

జిల్లాలో జీఓ నెం.58, 59ల ద్వారా పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు మే రెండు నుంచి మే 31 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ ఆక్రమిత భూములలో ఇండ్లు నిర్మించుకున్న పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించి, హక్కులను కల్పించాలని ప్రభుత్వం మరో నెలరోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హమాలీలకు దుస్తులు పంపిణీ

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నవతెలంగాణ-కోదాదరూరల్**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో 185 మంది హమాలీలకు దుస్తులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా హమా లీలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ కృష్ణయ్య, సూపర్వైజర్ రంజిత్, హమాలీలు కొండలు, భూమా శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

• వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్

**నవతెలంగాణ-తుంగతుర్తి**

కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మంచ్యతండా గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు అంధత్వరహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.పెద్దఆస్పత్రులకు వెళ్లి కంటిపరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ప్రజలు కంటిపరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకొని మందులు,అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడినల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,మండలఅధ్యక్షులు తాటికొండసీతయ్య,స్థానిక సర్పంచ్ శారదామాన్‌సింగ్, హెల్త్అసిస్టెంట్లు గాజుల సోమయ్య, చారి, ఏఎన్ఎం భారతి పాల్గొన్నారు.



## ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి

**నవతెలంగాణ-చివ్వెంల**


అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ప్రభుత్వం మొద్దు నిద్ర వీడక పోతే రైతులు తగిన గుణపాఠం చెప్తారన్నాని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నీటి పాలైన ధాన్యం చూసి రైతులు రోదిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా, ఆలస్యంగా మొదలు పెట్టిన ధాన్యం సేకరణ, బస్తాలు లేకపోవడం, కాంటాలు వేయడానికి సరైన సిబ్బంది లేకపోవడం, ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి ట్రాన్స్‌పోర్టు సౌకర్యం లేకపోవడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిందన్నారు.అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్న దున్నపోతు మీద వాన పడ్డట్లు ప్రభుత్వంలో చలనం లేదని తెలిపారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి రెండు మూడు లారీలు అదనంగా పంపించి కాంటాలు త్వరగా వేయాలని,మిల్లర్లతో మాట్లాడి మొలకెత్తిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనకపోయినా, రైతులకు నష్టం జరిగినా కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్వామినాయుడు, ఎల్క నర్సిరెడ్డి, రవి, ఈదయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**నవతెలంగాణ-మద్దిరాల**

చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక సంఘాలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు.మంగళవారం మేడే వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాట్లాడారు.నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి వేస్తూ కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్‌రెడ్డి, పులుసుసత్యం, మండల కార్యదర్శి కల్లపల్లి భాస్కర్, నాయకులు వీరయ్య, రాములు, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



## ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్ పరిశీలన

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

మండలంలోని తుమ్మ పెన్‌పహాడ్ గ్రామంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఐకేపీసెంటర్‌ను మంగళవారం అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాలవర్షంతో వరి పంటంతా నేలపాలైందన్నారు.పంట కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొస్తే తేమ శాతం లేదని వారాలకొద్ది కొనుగోలు చేయడం లేదన్నారు.వడగండ్ల వానకు పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కళంచర్ల చంద్రయ్య,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు కంచర్ల నర్సమ్మ,పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండనాగయ్య, పీవైఎల్ మండల అధ్యక్షులు కలంచర్ల శ్రీను, పీవైఎల్ మండల సహాయకార్యదర్శి ప్రతాప్,ఏఐకేఎంఎస్ బాగా రాములు, ఉప్పుల నరేష్, కళంచెర్ల నరేష్, లింగయ్య ,వెంకన్న, సంఘం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకే మనఊరు-మనబడి

• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం మన ఊరు.. మన మన బడి కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం లింగగిరి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల మన ఊరు- మన బడి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు.అదనపు తరగతిగదుల నిర్మాణం అవసరమైన ఫర్నీచర్ కొనుగోలు, మరుగుదొడ్లతో పాటు మెరుగైన విద్యుత్ మరియు డైనింగ్ హాళ్లు, డిజిటల్ తరగతి గదులకు పరికరాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు పూర్తి చేసుకొని కార్పోరేట్ పాఠశాలను దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గెల్లి రవి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ అంజిరెడ్డి, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి,ఎస్ఎంసీ చైర్మెన్ వీరబాబు, హెడ్మాస్టర్ సాముల వెంకట్‌రెడ్డి, గాయం ధనలక్ష్మి, ఇందిరాల జ్యోతి, ఉపసర్పంచ్ రమా పాల్గొన్నారు.



## 172కు పెరిగిన ఆరోగ్య మహిళ ఓపీ సంఖ్య

• పరిశీలించిన డీఎంహెచ్ఓ

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

రాష్ట్రంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి మండలవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోంది.ప్రతి మంగళవారం మహిళలకు మాత్రమే నిర్వహించే 57 రకాల వైద్య పరీక్షల కొరకు ప్రజాప్రతినిధుల ప్రత్యేక చొరువతో ఓపీ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కాగా మంగళవారం ఓపీ సంఖ్య 172 కు చేరినట్లు వైద్యాధికారి స్రవంతి తెలిపారు. కాగా కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం, డీఎంహెచ్ఓ కోటాచలం పరిశీలించారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా పరీక్షలు పొందేందుకు వచ్చే వారి కొరకు మంత్రి జగదీశ్‌రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని సొంత ఖర్చుతో మూడు వారాలుగా ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వెంకటరమణ, వైద్యాధికారులు నజీయ, భవాని, సాహితి, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రియాంక, ఝాన్సీ, మనీషా,స్టాఫ్‌నర్సులు సుజాత, రాంబాయి, ఏఎన్ఎంలు కళావతి, ఇందిరా, సునీత, సుభద్ర, ఫార్మాసిస్ట్ అనూష, లాబ్ టెక్నీషియన్ రాజు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



## గుక్కెడు నీటికి తప్పని తిప్పలు

**నవతెలంగాణ-నూతనకల్**

తెలంగాణ రాష్ట్రమేర్పడినప్పటికీ గిరిజన ప్రజల నీటి సమస్య తీరని దుస్థితి,గుక్కెడు మంచినీటి కోసం గిరిజనవాసుల కష్టాలు పడుతున్న తీరు మండలపరిధిలోని బక్కహేమ్లాతండా తండా ఆవాసం మాన్‌సింగ్‌తండాలో నెలకొంది.గతంలో ఉమ్మడి సోమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆవాస ప్రాంతాలైన మాన్‌సింగ్‌తండాలో బోరువేయించారు.గతంలో ఈ బోరును ఉమ్మడి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీటి సరఫరా చేయబడి పూర్తిగా గ్రామ పంచాయతీకి చెందింది. కరెంటు బిల్లు సైతం గ్రామపంచాయతీ చెల్లిస్తూ వచ్చింది.అదే మాదిరిగా నూతనంగా ఏర్పడిన బక్కహేమ్లాతండా గ్రామపంచాయతీ కూడా నడుపుతూ విద్యుత్ బిల్లును సైతం గ్రామపంచాయతీ నిధుల నుండే చెల్లిస్తుంది.రోడ్డు పక్కనే ఉన్న ఈ బోరుకు ఆనుకుని వ్యవసాయభూమి రైతు ఈ భూమి తనదేనంటూ గతంలో నడవకుండా ఆపివేశారు.ఈవిషయంపై సర్పంచ్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా సమస్యను పరిష్కరించారు.నీటిని సరఫరా చేశారు.కానీ కొద్ది రోజుల నుండి తండాకు నీటిని సరఫరాను ఆ రైతు నిలిపివేశాడు. సర్పంచ్ కేసు పెట్టి పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు.దీంతో ప్రజలు నీటి కోసం పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయబావుల వద్దకు వెళ్లి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. వెంటనే గ్రామపంచాయతీ ఆవరణంలో బోరు సమస్యను అధికారులు పరిష్కరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

• అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నవతెలంగాణ-తుంగతుర్తి**

ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ నిర్వాహకులకు సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మొలకెత్తుతున్న ధాన్యాన్ని వేగతరం చేయాలని సూచించారు. కేంద్రం నిర్వాహకులతో లారీలు, గోనెసంచుల సప్లై, మిల్లర్లు ధాన్యం దిగుమతి ఆలస్యం వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాలు త్వరగా జరిగేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో డీపీఓ పెంటయ్య, ఏపీఎం నర్సయ్య, సీసీలు ఇద్దయ్య, యాదగిరి, నిర్వాహకులు నర్మదా, రైతులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యభద్రతకు భరోసా

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యభద్రతకు భరోసా అని సర్పంచ్ షస్త్రకల్ సలీమారంజాన అన్నారు.మంగళవారం గ్రామానికి చెందిన వీరమ్మకు రూ.36 వేలు, మేకపోతుల వీరమ్మకు రూ.43 వేలు, ప్రార్థనబోయిన సైదమ్మకు రూ.14 వేలు, జొన్నలగడ్డ నాగమణికి రూ.60 వేలు, మెండెం లింగమ్మకు రూ.20 వేలు, ముదిగొండ సైదమ్మకు రూ.18 వేలు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు కాగా ఆయన లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు.అనంతరం మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో గండు సైదులు, షేక్అలీమ్, పాషా, ఆవుల వెంకటయ్య, గండు చిన్నసైదులు, చిమటసైదులు, తాళ్ల వెంకన్న, నందిగామ రాములు, మాదుగుల కనకయ్య, బత్తిని నాగరాజు, వట్టెపుమధు, కాంపాటి శ్రీను పాల్గొన్నారు.



పాలకవీడులో...



హుజూర్‌నగర్‌లో...

**పాలకవీడు:** మండలంలోని 11 గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ.6,92,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి స్వయంగా వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, ఆ పార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్‌రెడ్డి, మండల అధికారప్రతినిధి పసుపులేటిసైదులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు

**నవతెలంగాణ కోదాదరూరల్**

టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోటు వెంకటేశ్వరరావు ఎన్నిక కావడం అభినందనీయమని మంగళవారం టీఎన్జీవోస్ నాయకులు పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని టీఎన్జీవోస్ యూనియన్ భవనంలో టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పోటు వెంకటేశ్వరరావు ఎన్నికైనందుకు అభినందన సభ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోయూనియన్ అధ్యక్షులు ఎస్‌కె.జానిమియా, కార్యదర్శి దున్నశ్యామ్, సూర్యాపేట అర్బన్ యూనిట్ కార్యదర్శి రమేష్, నేరెడుచర్ల యూనిట్ అధ్యక్షులు ఎం.సైదులు, కోదాడ కార్యవర్గ యూనిట్ అధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి సిహెచ్ పద్మ, కోశాధికారి చట్టు రాధిక, నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్స్ సభ్యులు పాల్గొన్నారు.





## పండ్లు పంపిణీ

**నవతెలంగాణ-చివ్వెంల**

మున్సిపాలిటీపరిధిలోని దురాజ్‌పల్లిలో గల ఆలేటి ఆటంవరల్డ్‌లో గల మానసిక వికలాంగులకు పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ పల్లేటి సైదులు జ్ఞాపకార్థంగా మంగళవారం పండ్లు,బ్రేడ్ ప్యాకెట్లుపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పల్లేటి సరోజ, రవి ప్రసాద్, రిబ్కా, జలజ, తీగల అజంత,శ్రీధర్ పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

టీయూడబ్ల్యూజే 143 యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇండ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వాలు నాయకులు జర్నలిస్టులను తమ అవసరాలకు వాడుకుని వదిలేశారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసినట్లు తెలిపారు ప్రభుత్వం జర్నలిస్టుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు త్రిపుర రమేష్‌రెడ్డి, నాయకులు ధూళిపాల శ్రీనివాస్,క్రాంతి,త్రిపురం నర్సింహారెడ్డి, ప్రెస్‌క్లబ్ నియోజకవర్గ అధ్యక్షుడు దుగి ఉష్రశ్రీ, తండ వెంకన్న, బైరిబాలు ,మహేశ్, నాగేశ్వర్‌రావు, పండ్ల నాగరాజు, లక్ష్మణ్, నరేష్, శివ, గోపిరెడ్డి, అశ్విని, శివ, భిక్షం, నరేందర్,రాజు, సైదా, జాని, నాగరాజు, నరేష్‌రెడ్డి, రవీందర్, మధు, ప్రవీణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులు పేద ప్రజలకు ఉచితంగా అందించాలని పీఓడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో మంళవారం కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,పీవైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరుశరామ్ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకొచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా కుటుంబ సమగ్రసర్వే నిర్వహించిందన్నారు. భూములు, ఇండ్లస్థలాలు, కొలువులు, ఇండ్లు,రేషన్ కార్డులు వస్తాయని ప్రజలు ఆశించారని కానీ ఆచరణలో జరిగింది,ఒరిగింది ఏమీ లేదన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, కోశాధికారి జయమ్మ, పీవైఎల్ జిల్లా నాయకులు గోగుల వీరబాబు, రాజశేఖర్ ఉన్నారు.



## డ్యాన్స్ అకాడమీ ప్రారంభం

**నవతెలంగాణ-తుంగతుర్తి**

మండలకేంద్రంలోని విద్యాభారతి పాఠశాలలో డ్యాన్స్ మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుద్ర డ్యాన్స్ అకాడమీని మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీడీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో డ్యాన్స్ సమ్మర్ క్యాంపులతో పిల్లలు వేసవిలో బయట తిరగకుండా క్రమశిక్షణతో ఉంటారన్నారు.డ్యాన్స్‌తో శారీరక శ్రమతో ఆరోగ్యం, దృఢత్వం కలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, చెరుకు పరమేష్, గోపగాని శ్రీనివాస్, నజీర్, చారి, కటకం సూరయ్య, విద్యా భారతి ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, ఎర్ర రమేష్, యశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు జిల్లా కార్యదర్శిగా గంపల కర్నాకర్

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

సూర్యాపేట జిల్లాకేంద్రంలో మంగళవారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో కందుల వీరబాబు అధ్యక్షతన జరిగింది.మండలంలోని నెమ్మికల్లు గ్రామ వాసి గంపల కర్నాకర్‌ను ఆ సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి రాష్ట్ర కార్యదర్శి బొప్పని నగేష్ నియామకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసెఫ్, నల్గొండ జిల్లా కార్యదర్శి కామల్ల నరేష్, గంపల దయాకర్,వడ్డేపల్లి నరేష్ ,ఎండి నజీర్ పాల్గొన్నారు .

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయచైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి వచ్చిన గ్రూప్-1,2,3,4 మరియు గురుకుల టీచర్స్ కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్లు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకునే విద్యార్థులకు ఈ పుస్తకాలు చాలా ఉపయోగపడతాయని తెలిపారు.గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్స్ అందించేందుకు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎంవీ.రంగారావు, గ్రంథాలయ సేవకులు పులిపంపుల సోమయ్యగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్లు వహీద్, అఖిల్, శ్యాంసుందర్, ఎల్లయ్య, వెంకటేష్, గోపగాని వెంకన్నగౌడ్, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాస్పత్రిలో ప్రభుత్వ విప్‌కు చికిత్స

**నవతెలంగాణ-భువనగిరి**

గత రెండు రోజులుగా చెవి నొప్పితో బాధపడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం భువనగిరి ఏరియా దవాఖాలలో ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ జనార్ధన్ రావు ని కలిసి చికిత్స చేయించుకున్నారు. డాక్టర్ పరీక్షించి మందులు రాసిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుని కొనియాడారు .ఆసుపత్రిలో సిబ్బందిని అందుబాటులో ఉన్న వైద్య పరీక్ష పరికరాలను అడిగి తెలుసుకున్నారు.



## సీఎం కేసీఆర్‌ను కలిసిన పరమేశ్వర్

**నవతెలంగాణ-ఆలేరు**

నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ని హైదరాబాదులో, ఆలేరు మాజీ జెడ్పిటిసి సభ్యులు అడ్వకేట్, బోట్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా సచివాలయంలో కలిశారు. పూల బోకే అందజేసి ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సొంతనిధులతో గ్రామాభివృద్ధి పనులు

- అప్పుల పాలవుతున్న సర్పంచులు
- వడ్డీలు కట్టలేని ఇబ్బందులు

**నవతెలంగాణ-భువనగిరి**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 2019 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు పాలకవర్గ తీర్మానాల మేరకు సర్పంచులు సొంత నిధులతో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి పనులు నిర్వహించారు.చేసిన పనులకు బిల్లులు రావడం లేదు. ఇటీవల పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు కలెక్టర్ వద్ద వినతిపత్రంతో మొరపెట్టుకున్నారు. ఒక్క పెద్ద కందుకూర్ సర్పంచ్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన ఇలాంటి సర్పంచులు జిల్లా వ్యాప్తంగా ఉన్నారు.ప్రతి పక్షా పార్టీ లే కాదు అదికార పార్టీ వారు ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలు చెప్పు కొలేక ఇబ్బందులు పడుతు సతమతమవుతున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి చేసే భాగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలైన పల్లె ప్రకృతి వనం, అంతర్గత మురికి కాలువలు, అంతర్గత సిసి రోడ్లు, మంచినీటి సరఫరాలో పైప్ లైన్, మోటర్ల కొనుగోలు, రిపేరు, అదనపు పైప్ లైన్ కొనుగోలు, నర్సరీ మొక్కల పెంపకం నాలుగు విడుతల బిల్లులు, పారిశుద్ధ్యం,( పినాయిల్ బ్లీచింగ్ పౌడర్ వరకు) కనీసం డప్పు చాటింపుపనులు చేస్తున్నారు. ఇలాంటి పనులు సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేయించవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పనులకు నిధులు కేటాయించకపోవడంతో వారు అప్పులు చేసి ఆయా గ్రామాల్లో పనులు చేస్తున్నారు.



**రూ.68 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి**

**భీమగాని రాములు- సర్పంచ్**

పెద్ద కందుకూర్ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలకవర్గ తీర్మానాలతో సుమారు ఆరవై ఎనిమిది లక్షల పైగా అభివృద్ధి పనులు చేశాను. ఎంబీ రికార్డు కూడా అయింది. కానీ ప్రభుత్వము నిధులు ఇవ్వడంలేదు. ఉప కోశాధికారి కార్యాలయంలో బిల్లుల చెల్లింపుకు ఫ్రీజింగ్ ఉండడంతో బిల్లులు పాస్ కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల బాధలు తీర్చాలి

## బీజేపీ ప్రభుత్వ, ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకుందాం

- ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకుందాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరి**



బీజేపీ ప్రభుత్వ, కార్పొరేట్, మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని శివనగర్‌లో జరిగిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం పైళ్ల రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలతో, సమాజం సంక్షోభంలోకి కూరుక పోతుందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకోవలసిన అవసర ముందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరిస్తోందన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒకవర్గాన్ని, ఇంకొక వర్గంపైకి ఉసిగొల్పే మతోన్మాద దోరణి, దేశానికి చాలా ప్రమాదకరమన్నారు. రైతుల హక్కులు కాపాడాలని, కనీస మద్దతు ధర ఇవ్వాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్లపై చారిత్రాత్మక మైన, రైతు పోరాటం జరిగిందని గుర్తుచేశారు. సాధారణ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, తీవ్రమైన భారాలను ప్రజలపై, కేంద్ర ప్రభుత్వం, మోపుతుందని విమర్శించారు. ప్రజా స్వామ్య స్వేచ్ఛను ఖూనీ చేస్తూ, భయం, ద్వేషాన్ని, వ్యాప్తి చేస్తున్న బీజేపీ ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజలకు వివరించి, మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించి, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక సమగ్రతను కాపాడుకుందామని, ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం నాయకులు పైల్ల యాదిరెడ్డి, మోత్కూరు వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మి గారు, పైల్ల వెంకట్ రెడ్డి, కేమిడి ముత్యాలు, పాటి శ్రీనివాస రెడ్డి, పిట్టల ముత్యాలు, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కందుకూరి నర్సింహ, పిట్టల చంద్రయ్య, బుశిపాక బగ్గరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కానుక పేరుతో దగా చేసిన సీఎం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**



గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు మేడే కానుకగా రూ.వెయ్యి ప్రకటించి కార్మికులను మరోసారి దగా చేసినట్టు సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి విమర్శించారు. కొంగరి మారయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మూడేండ్లుగా పోరాటం చేస్తున్నారన్నారు. కనీస వేతనం నెలకు రూ.16,500,19వేలు,21వేలు చొప్పున కేటగిరీల వారిగా వేతనం ఇవ్వాలని,మల్టీపర్పస్ పని విధానము రద్దు చేయాలని,ఈఎస్ఐ,పిఎఫ్,ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారన్నారు. ఇవేమీ మాట్లాడకుండా గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయలు పెంచుతూ మేడే కానుకగా ముఖ్యమంత్రి చెప్పటం ఇది కానుక కాదు కార్మికులను దగా చేయడమేనని అన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు కార్మికులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు నెల్లికంటి జంగయ్య, దుబ్బాక లక్ష్మీ నారాయణ,వెనుగల నరసింహ,పనికర్ల యాదయ్య, భద్రగోని వెంకటేశం,దర్శనం చంద్రయ్య, దోసర్ల ఆంజనేయులు,కత్తుల కృష్ణయ్య,దుబ్బాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-చౌటుప్పల్**

ఈ నెల 4న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కళాశ్రీ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల గుండెల్లో ఎన్‌టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. శతజయంతి ఉత్సవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పొలిట్‌బ్యూరో సభ్యులు, ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, సిలివేరు నర్సింహా, ఎమ్‌డి.వహీద్, వర్కాల వెంకటేశం, చిగ్రగోని బిక్షపతియాదవ్, తొర్పునూరి శ్రీనుగౌడ్, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్యగౌడ్, వినుకొండ ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## ఐదవరోజుకు చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

- సమ్మెకు ఉపాధ్యాయులు, సర్పంచ్, రాజకీయ నాయకులు మద్దతు

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ తలపెట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. సమ్మెకు మద్దతుగా సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కడమంచి ప్రభాకర్, తంగెళ్లపల్లీ కల్పన శ్రీనివాసాచారి, నానం పద్మకృష్ణ గౌడ్, మట్ట పారిజాత శంకర్ బాబు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏషాల అశోక్, డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘము నాయకులు భాస్కర్‌తో పాటు పలువురు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అనిల్ కుమార్, దాసరి పద్మా రెడ్డి, ఈరబోయిన చంద్రయ్య యాదవ్, కవిత, మహేందర్,శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



భువనగిరిలో...

**అడ్డగుడూర్ :** మండలకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మంగళవారం సంఘీభావం తెలిపారు. వారికి క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు పెరిక రాకేష్, నవీన్, మహేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రను విజయవంతం చేయండి

- డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**



భువనగిరి నియోజకవర్గంలో గురువారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టూరిజం భవనంలో మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.పాదయాత్ర భువనగిరి మండలం బస్వాపురం నుంచి ప్రారంభమై భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి మండలాల మీదుగా కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. భువనగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామానికి 3వ తేది సాయంత్రం చేరుకుంటుందని చెప్పారు. 4న భువనగిరిలో సాయంత్రం సభ ఉంటుందన్నారు. అక్కడి నుంచి భువనగిరి పట్టణం మీదుగా బీబీనగర్ మండలం మగ్దుంపల్లి, భట్టుగూడెం మీదుగా 5 తేది శుక్రవారం పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి కిచేరుకుంటుందన్నారు .6 శనివారంఉదయం అక్కడి నుంచి భూధాన్ పోచంపల్లికి చేరుకుంటుందన్నారు. పోచంపల్లిలో కార్నర్ మీటింగు ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలంతా భట్టి విక్రమార్క వెంట నడుద్దామని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు. ప్రజలు హాజరై పాదయాత్రకు బృందానికి.ఘనస్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ-చౌటుప్పల్**

పారిశుధ్య కార్మికులకు రూ.వెయ్యి వేతనం పెంచడాన్ని హర్షిస్తూ మంగళవారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు, కార్మికులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికులందరూ కేసీఆర్ మద్దతుగా నిలిచి మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా కృషి చేయాలని కోరారు.

## అకాలవర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఇటీవల కాలంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు.మంగళవారం ఆలేరు పట్టణంలో ఆలేరు మార్కెట్ యార్డులను సందర్శించి మాట్లాడారు.పీఏసీఎస్ మొగలగాని మల్లేశంతో రైతు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్లెపు అడవయ్యా, ఇక్కిరి సహదేవ్, మామిడాల బాల మల్లేష్ , పంజాల మురళి ,మాలోతు మోతిలాల్, బుడిగే లక్ష్మయ్య ,నేరేడు స్వామి, శిఖలం కుమారస్వామి,గడ్డం నాగరాజు ,ఇక్కిరి బీరయ్య, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కేసీఆర్ సర్కార్

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఆవేదనకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూధాన్యం కొనుగోలు కేంద్రంలో మొలకలు వచ్చిన ధాన్యాన్ని కుంభం అనిల్ రెడ్డికి రైతులు చూపించి వాపోయారు. ఇన్ని నెలలు కష్టపడి పండించిన ధాన్యాన్ని సరైన సమయంలో కొనుగోలు చేయకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పగలనకా రాత్రనకా కష్టపడి పండించిన పంటను కొనడంలో కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందనిఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లనే ఇప్పుడు ఇంత ఇబ్బంది అవుతుందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు రైతులుతదితరులు పాల్గొన్నారు.



## సునీత మహేందర్‌రెడ్డి హయాంలోనే ఆలేరు అభివృద్ధి



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు పట్టణ మండల అభివృద్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తోనే సాధ్యమైందని బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు, పుట్ట మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రహదారి బంగ్లా వద్ద, మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు పట్టణ అభివృద్ధి లో భాగంగా

గొంగిడి సునీత, మహేందర్ రెడ్డి దంపతులు రైల్వే గేట్ అండర్ పాస్ బాధితులకు తగిన నష్టపరిహారం, ఇళ్ల స్థలాలు , తగిన నష్టపరిహారం అఖిలపక్ష నాయకుల సమక్షంలో ఇప్పించడంతోపాటు , స్థానిక నాయకులను ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకువెళ్లి అండర్ పాస్ నిర్మాణ పనుల గురించి వివరించి నిధులు మంజూరు చేయించారని తెలియజేశారు. బాధితులు కోరిన విధంగా తగిన నష్టపరిహారం ఇప్పించడంలో జాప్యం జరిగిన మాట వాస్తవం అన్నారు. పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాష్ట్ర నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్రలో తప్పుదోవ పట్టిస్తూ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పైన స్థానిక మాజీ శాసనసభ్యులు డాక్టర్ నగేష్ , బీర్ల ఐలయ్యలు అసత్య ఆరోపణలు చేశారని చెప్పారు. డాక్టర్ నగేష్ కారణంగానే రైల్వే గేట్ సమస్య తలెత్తిందని ఆరోపించారు. స్థానిక బిజెపి కౌన్సిలర్ సంగు భూపతి రైల్వే గేట్ లోని దుకాణ సముదాయాలకు నష్టం వాటిల్లకుండా మ్యాప్ తయారు చేయాలని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించి అండర్‌పాస్ ప్లాన్ మార్చడం జరిగిందన్నారు. ఈ కారణంగా జాప్యం జరగడంతో టెండర్ వేసిన కాంట్రాక్టర్ పెరిగిన మోడీ ధర సరుకులకనుగుణంగా అదనపు డబ్బులు చెల్లించాలని కోరడంతో పనులలో జాప్యం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సునీత దంపతులపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. దాదాపు 50కోట్ల రూపాయలతో ప్రభుత్వ కార్యాలయాలు, సమీకృత మార్కెటు, ఐటిఐ ,డిగ్రీ కళాశాల పట్టణంలో సిసి రోడ్లు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు . అభివృద్ధి మీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా జలకలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.విమర్శలు తగదన్నారు. బతుకుదెరువు కోసం వలస వెళ్లిన వారు తిరిగి తమ తమ గ్రామాలకు వచ్చి జీవనోపాధి పొందుతున్నారన్నారు. కమిషన్ల కోసం ఎమ్మెల్యే కక్కుర్తి పడుతుందని అంటున్న , బీర్ల ఐలయ్య ఆరోపణలు మానుకోవాలన్నారు. అసత్యపు ఆరోపణాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి , ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ,వార్డు కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ జల్లి నరసింహులు, మొరిగాడి వెంకటేష్, కుండే సంపత్, చింతకింది మురళి, కాసగళ్ల అనసూర్య,దాసి సంతోష్, జూకంటి శంకర్ , జూకాంటి ఉప్పలయ్య, సీస మహేశ్వరి,మొర్తాల రమణారెడ్డి, మామిడాల భాను, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పూల శ్రావణ్, వస్పరి రవి,కోటగిరి ఆంజనేయులు, అంజన్ కుమార్, ముదిగొండ శ్రీకాంత్, సీస సత్తయ్య, తునికి గణేష్, జమాల్ , టింకు, భరత్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ప్రభుత్వం గౌరవ వేతనమివ్వాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

తెలంగాణ రాష్ట్రం మలిదశ ఉద్యమంలో ముందుండి ఉద్యమానికి ఉపధించిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ బాబా అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని, జర్నలిస్టుల యొక్క సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ నెలకు రూపాయలు 25,000 చొప్పున గౌరవేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, కార్యవర్గ సభ్యులు చింతకింది వెంకటేశ్వర్లు, వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలి:టీడబ్ల్యూజేఎఫ్

**నవతెలంగాణ-భువనగిరి**

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ రేపు తలపెట్టిన రిలే నిరాహారదీక్ష లను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లాకేంద్రంలో ఆ యూనియన్ జిల్లా కమిటీ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం 10గంటలకు రిలే నిరాహార దీక్షలకు కూర్చోనున్నామన్నారు. ఈ దీక్ష లకు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. దీక్షలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, యాక్టవ్ అధ్యక్షులు పిల్లి రామచందర్, రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ ఎల్లంల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



## కాశీబుగ్గ తాపీ కార్మికుల సంఘం అధ్యక్షునిగా కృష్ణ

**నవతెలంగాణ-ఆలేరురూరల్**

మండలంలోని రాఘవపురం గ్రామంలో కాశీబుగ్గ తాపీ కార్మికుల సంఘం అధ్యక్షునిగా సాయబోయిన కృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా ఎర్ర యాదగిరి ,ప్రధాన కార్యదర్శి కర్రె కుమార్, కోశాధికారిగా మామిడాల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎర్ర నరేష్ ,సత్తయ్య, అంజయ్య, బిక్షపతి ,చిన్న యాదగిరి ,శ్రీశైలం, తదితరులను ఎన్నుకున్నారు .అనంతరం అధ్యక్షుడికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లారీల కొరతను వెంటనే నివారించాలి

**వలిగొండరూరల్ :** మండలవ్యాప్తంగా ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అలాగే లారీల కొరతను నివారించేందుకు స్థానిక అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని టేకుల సోమవారం, పహిల్వాన్ పురం, వర్కట్‌పల్లి గ్రామాల్లో స్థానిక ఐకేపీ, సింగల్ విండో కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు అకాల వర్షాలతో రైతులు పూర్తిగా దెబ్బతిని దిక్కుతోచని స్థితిలో ఉండగా ప్రభుత్వం చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటన చేస్తున్న దానికి విరుద్ధంగా అనేక మార్కెట్లలో ధాన్యం నిల్వ ఉన్నాయన్నారు. లారీల కొరతను నివారించేందుకు మండల స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ వర్కట్ పల్లి శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,గూడూరు బుచ్చిరెడ్డి నాయకులు దండెం నర్సిరెడ్డి, మాదుగుల వెంకటేష్,రేపాక ముత్యాలు, చేగూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు అందజేత

**నవతెలంగాణ-బీబీనగర్**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దేవరాయ బలరాం తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండి మోయిన్, సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం బలరాం కుటుంబనికి రెండు నెలలకు సరిపడా నిత్యాసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలను దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురకంటి సుధాకర్ రెడ్డి, బాలరాజు, వెంకటేష్, పింగాల్ అన్నా సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్, ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహారెడ్డి, ఎలుగుల నరేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల పెంపు పట్ల మున్సిపల్ కార్మికుల హర్షం

నవతెలంగాణ కోదాడరూరల్

కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటామని బీఆర్ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశుధ్య కార్మికులకు మేడే కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ వేతనం రూ.వెయ్యి పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుడుముల గోపి, కర్ల ప్రసాద్, వెంకటేశ్వర్లు, వీరేశం, దాసు, దొంగరి శ్రీను, నాగరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా గుర్తింపు పొందాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా గుర్తింపు పొందాలని జన చైతన్య ట్రస్ట్ చైర్మెన్ పారా సాయి, నిర్వాహకులు పినపరాల వంశీ, పిల్లిశివ శంకర్ అన్నారు. మంగళ వారం పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిపలో చికిత్స పొందు తున్న మహిళలకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ట్రస్ట్ నిర్వాహకులు దాతలను సంప్రదించి



రక్తదానానికి ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతిఏడాది మూడుసార్లు రక్తదానం చేయొచ్చన్నారు.ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ముదిరాజులంతా ఏకం కావాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యా, ఉద్యోగ ఉపాధి సాధికారత కోసం ముదిరాజులంతా ఐక్యం కావాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నీలంబద్రి ముదిరాజ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ మేరకు ముదిరాజ్ లందరూ రాజకీయాలకతీతంగా ఏకంకావాలన్నారు. బీసీడీ నుండి బీసీఏలోకి ముదిరాజ్‌లను చేర్చాలన్నారు.జనాభా ప్రతిపాదికన రాజకీయాలలో అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, ప్రధానకార్యదర్శి సైదులు, నాయకులు మురారి సైదులు, బైరబోయిన వెంకన్న, ఉప్పలయ్య, వెలుగు సైదులు, రమేష్, లింగయ్య ,శోభన్ బాబు, శోభ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న మోడీ

**చింతపల్లి** :నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జీనీ యాదగిరిరావు అన్నారు. బీజేపీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా 17 వ రోజు చింతపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీజేపీ దాని అనుకుల శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికే ఈ కార్యక్రమం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య జిల్లా సమితి సభ్యులు ఎండి.మైనుద్దీన్, తూము బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనాజపురం, ఉమంతాల పల్లి, చింతపల్లి, నర్సర్లపల్లి, తిరుమలపురం నెలవలపల్లి హరిజనాపురం, వర్కాల, రాయినిగూడెం, నరసింహపురం, కుర్మపల్లి, బద్దవారి గూడెం, ఇంజమూరు గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని స్థానిక ఎస్ఐ రాంబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణా శిబిరం నందు భాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 31 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నందికొండ మున్సిపాలిటీలో గల 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వరకు బాల, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి శ్రీనివాసరావు, రిటైర్డ్ పిఈటి అనురాధ, పాటశాల కరస్పాండెంట్ విజయ ప్రభావతి, ప్రధానోపాధ్యాయురాలు సుందరి పాల్గొన్నారు.

# పంచాయతీకార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

తెల్లవారింది మొదలు రాత్రి వరకు గ్రామాల్లో ప్రతి పనిని,సమస్యను పరిష్కరిస్తూ సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు.ఐదవ రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నోముల జగదీష్ ,ఉపాధ్యక్షురాలు ఎనగందుల వెంకటలక్ష్మి, ట్రెజరీ బరపటి కృష్ణ, శేఖర్, శ్రీధర్ ,నవీన్, జ్యోతి,సురేష్, దత్తు,భీమారెడ్డి, నజీర్, శ్రీకాంత్‌రెడ్డి,



సూర్యాపేటలో..

శ్వేత,వరలక్ష్మీ, చైతన్య, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకవీడు:** రాష్ట్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కందగట్ల అనంతప్రకాష్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఐదు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం, మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేశ్, పంచాయతీ కార్యదర్శులు రావులనరేందర్, ఉప్పెల్లిరాజు, ఎం.బ్రహ్మచారి,ఆర్.సైదా, డి.లక్ష్మీ, పార్వతి, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు:** పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలనిసీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం కొనసాగుతున్న సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు తెలిపింది.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసానివెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎగ్గడి లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కోదాడలో...

**అర్వపల్లి** : పంచాయతీ కార్యదర్శుల శాంతియుత



తుంగతుర్తిలో...

సమ్మెలో భాగంగా మండలకేంద్రంలో సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో నవీన్‌రెడ్డి, నెహ్రూనాయక్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, మూర్తి, జ్యోతి లింగయ్య, మహాలక్ష్మీ, ఫర్వానా, కావ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు రావడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.నాగయ్య, సీహెచ్.వెంకటయ్యలతో కలిసి స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు.అదేవిధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ డిమాండ్ చేశారు.పంచాయతీ కార్యదర్శులు న్యాయమైన డిమాండ్ల కోసం స్థానిక తహసీల్దార్ వద్ద చేస్తున్న సమ్మె ఐదోరోజుకు చేరుకుంది.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జరిగిన సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో



నూతనకల్‌లో..

నర్సింహారావు,గోపి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరుఎస్** :తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి కుటుంబాలను భరోసా కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉమారాణి, అనూష, హరికృష్ణ, లింగయ్య, రమణ, దీప్తి, ఫరీనబేగం,నాగరాజు, సుల్తానా, వేణు తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల:** మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె ఐదవరోజుకు చేరుకుంది.సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్‌రమేశ్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బక్కయ్య,అశోక్, మధు, శ్రీకాంత్, కవిత, రమణ, రజిని, నరేష్, మల్లయ్య, సంతోష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మోతె:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాధాకృష్ణతో పాటు పారిశుధ్య కార్మికులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర,ఉపాధ్యక్షులు అయిత బోయిన పరుశరాములు, జలగం తిరుపతయ్య. కొత్త వీరారెడ్డి,మధు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్:** మండలకేంద్రంలో 5వ రోజు సమ్మె కొనసాగింది.డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షులు డి రమేష్, ఉపాధ్యక్షులు



పాలకవీడులో...

యగ్గడి దివ్యభారతి, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, సభ్యులు శివకుమార్, విజయ్, రాజేష్, చంద్రశేఖర్, రమేష్,సంజయ్, లావణ్య, కార్యదర్శులందరూ పాల్గొన్నారు.

**నూతనకల్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు,ఉమేష్, వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద,శృతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

**మద్దిరాల** : మండలపరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శుల నిరసన కొనసాగింది..ఈ కార్యక్రమంలో పోలుమళ్ళ గ్రామసర్పంచ్ చిలువేరు భవాని లింగరాజు, జి.కొత్తపల్లి సర్పంచ్ బొబ్బిలి నరసమ్మ బొబ్బిలి వెంకన్న పంచాయతీ కార్యదర్శులు రమేష్ తరుణ్, మంగమ్మ, బద్దం ఉమ, పుష్ప, లలిత పాల్గొన్నారు.

**కోదాడరూరల్:** పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిర్వహిక సమ్మెలో భాగంగా వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆ సంఘం మండల అధ్యక్షులు వెంకట నారా యణ, ప్రభాకర్, బాలరాజు, ఉపేందర్, అభి, వీరబాబు, సైదులు, నాగలక్ష్మి, ఫాతిమా, కవిత, జీవిత, స్వాతి, కావ్య పాల్గొన్నారు.

# దీపికారాజేశ్వర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని 32 మంది మహిళలు కోలాటం నేర్చుకుంటామని అడిగిన వెంటనే స్పందించి గత 45 రోజులుగా కోలాటం నేర్చుకోవడంలో శిక్షణ ఇప్పించి, సహకరించినందుకుగాను కంబాలపల్లి దీపిక రాజేశ్వర్‌రెడ్డిని ఆటలో చివరి రోజులో భాగంగా సోమవారం రాత్రి కోలాట బృందం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దీపిక రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శివన్నగూడ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.





# నాగార్జునసాగర్ డ్యాం స్పిల్ వే పనుల పరిశీలిన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

20 కోట్ల రూపాయలతో చేపడుతున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వే పనులను ఈఎన్సీ అధికారి మురళీధర్ మంగళవారం సందర్శించారు. వివిధ బ్లాకులో ఏర్పడ్డ గుంతలను పూడ్చేందుకు వాడే మెటీరియల్, బకెట్ పోర్షన్లన్ పై భాగంలో ఏర్పడ్డ గుంతలు, పనులను పరిశీలించారు.



## ప్రాజెక్టును పూర్తి చేయమంటే ఫార్మా కంపెనీలకు అనుమతులు

**● సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**నవతెలంగాణ-మునుగోడు**

మునుగోడు నియోజకవర్గ ప్రాంతంలో ఫ్లోరైడ్ విముక్తి కోసం దశాబ్దాల కాలంగా సాగునీరు ప్రాజెక్టులు నిర్మించాలని పోరాడుతుంటే పాలకులు మాత్రం ప్రాజెక్టుల కంటే ముందు ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వడం సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఇవ్వాలని, సాగునీరు ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మునుగోడు మండలంలోని కోతులారం, ఇప్పర్తి, పలివెల, కచలాపురం, ఎలగలగూడెం మీదుగా మంగళవారం కొనసాగింది. ఆయా గ్రామాలలో చేరుకున్న . పాదయాత్ర బృందంకు ప్రజలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం చేరవేగంగా అనుమతిలిస్తుందని దీని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ఇప్పటికే గట్టుప్పలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తే దాన్ని వెనకకు తీసుకున్నారని, మళ్ళీ కృష్టాపురంలో ఫార్మా కంపెనీకి అనుమతులు ఇవ్వడం ఏమటని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీ వల్ల మునుగోడు ప్రాంతం వల్లకాడుగా మారే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ఫార్మా కంపెనీలకు అనుమతులు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు చేశారు. పాదయాత్ర బృందంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, కురిమిద్ది శ్రీనివాస్, బచ్చునగోని గాలయ్య, బొలుగూరి నరసింహ, జీ.రామచంద్రన్, టీ. వెంకటేశ్వర్లు, చాపల శ్రీను , ఈదులకంటి కైలాస్, గోసుకొండ లింగయ్య, మాదగోని సాయిలు, బీ.లాలు, బండమీది యాదయ్య , మందుల పాండు, దుబ్బ ఎంకన్న, లింగస్వామి, వెంకన్న, సత్తమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల్లో సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీలు

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీ పరిధి హిల్ కాలనీలోని మెయిన్ బజార్‌లోని దుకాణాలపై సేల్స్ టాక్స్ అధికారి వీ.శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం దుకాణాలలో జీఎస్టీ నెంబర్, తూనికల కొలతలు, దుకాణాలకు వచ్చే వినియోగదారులకు వస్తువులను ఎమ్మార్పీ ధరలకు విక్రయాలకు సంబంధించిన విషయాలపై తనిఖీ నిర్వహించారు.



## బొబ్బిలి గోపాలకృష్ణ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-నల్గొండ రూరల్**

యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బిలి గోపాలకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అభిమానులు యాదవ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు బొబ్బలి గోపాలకృష్ణ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, వైఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, కనగల్ మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఏటెల్లి క్రాంతి యాదవ్, కమ్మంపాటి అజయ్, సాగర్ల శంకర్, బత్తుల ఉపేందర్ యాదవ్, బుర్ర చందు, జక్కల వెంకటేష్ రసమళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**నవతెలంగాణ- చిట్యాలటౌన్**

చిట్యాల పట్టణంలో 3వ వార్డుకి చెందిన సిరిపంగి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆమె కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, వేలుపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.



# జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

**● డాక్టర్ కంచుకట్ల సుభాష్**

**నవతెలంగాణ-మర్రిగూడ**




ప్రభుత్వం తక్షణమే పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఫ్లోరోసిస్ విముక్తి సమితి కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణలో గ్రామపంచాయతీలకు అవార్డులు రావటంలో పంచాయతీ కార్యదర్శులు పాత్ర కీలకమని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల శ్రమను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు పంచాయితీ కార్యదర్శుల కష్టాలను పాట రూపంలో తెలియజేసి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు షాకీర్, మల్లేష్, లక్ష్మి, శిరీష, నాగమణి, పద్మ, ఉమాదేవి, మౌనిక, రాకేష్, వెంకన్న, లింగస్వామి, బాబు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.







### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**నాంపల్లి :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం ఐదవ రోజు నాంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఉద్యోగ బాధ్యతలు ప్రొబిషనరీ పిరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేయడం జరిగిందని వెంటనే తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం జేపీఎస్‌ల వంట వార్పు కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు అజయ్ కుమార్, సంధ్య, మంజుల, నజీరా,కిరణ్, ఉత్తమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




**కొండమల్లేపల్లి :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గత ఐదు రోజులుగా పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్ నాయక్, ఉప సర్పంచ్ మంగ్య నాయక్, ఎండీ. ఖదీర్, సేవ, జైహింద్, లతీఫ్, నగేష్, కోటయ్య, కిరణ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు:** క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు పనిచేసిన కాలాన్ని కూడా సర్వీస్ లోకి తీసుకోవడంతో పాటు వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిత్రం రమేష్, వెంకటేష్, లింగస్వామి, మణిపాల్‌రెడ్డి, మణిపాల్‌యాదవ్, సునీత, సరిత సింధు, మానస, ప్రవీణ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలని జూనియర్ పంచాయతీల కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల సమస్యలు అడుగంటుతున్నాయని ప్రజాసంఘాల నాయకుడు డాన్ శీను, బిజెపి నల్గొండ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. ఈ కారక్రమమం జేపీఎస్‌ల కోఆర్డినేటర్. రమేశ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ దివ్య, శివ, ప్రదీప్, వంశీ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




**వేములపల్లి:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న ఐదవ రోజు సమ్మెకు ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దివ్య, రామ్‌రెడ్డి, నాగరాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## 'ఇష్టం వచ్చినట్టు విగ్రహాల ఏర్పాటు'

**నవతెలంగాణ-చండూరు**

చండూరు మున్సిపాలిటీలో చేసే కౌన్సిల్ తీర్మానాలకు విలువ ఉండదు. ప్రజల అభిప్రాయంతో పనే ఉండదు. ఇష్టం వచ్చినట్లు ఎవరికి వారే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. హై స్కూల్ ముందు ఓ వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయొద్దంటూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేసినప్పటికీ సదరు వ్యక్తులు యదేచ్ఛగా స్తూపాన్ని నిర్మించి విగ్రహం ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు అవాకై చూస్తున్నారు. ఆ విగ్రహం కలిగిన వ్యక్తి చండూరుకు ఏమి చేశాడని విగ్రహం ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పురపాలక అధికారులు మిన్నక ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నోటీసులు జారీ చేసి సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాభిప్రాయానికి, కౌన్సిల్ తీర్మానానికి ఎంత మేర విలువ ఉంటుందో వేచిచూడాలి.



## ఫుట్ పాత్‌పై విక్రయాలు జరిపితే చర్యలు

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

వ్యాపారస్తులు ఫుట్ పాత్‌పై విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి వీరబాబు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్, నల్లగొండ రోడ్డు సర్కిల్ ఫుట్ పాత్ పై ఉన్న పూల బండ్లు, కొబ్బరి బోండాల బండ్లు, పాన్ కొట్టు డబ్బాలను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు రోడ్డుపై విక్రయాలు జరపవద్దని నోటీసులు ఇచ్చి చెప్పిన వినిపించుకోకపోవడంతో చివరికి ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తొలగించినట్టు తెలిపారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 16న డీవైఎఫ్ఐ జిల్లా ప్లీనం సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 16న చౌటుప్పల్ లో జరిగే డీవైఎఫ్ఐ జిల్లా ప్లీనం సమావేశాన్ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల పట్ల, ఉద్యోగాల కల్పన పట్ల చిత్తశుద్ధి లేకుండా ఉన్నారన్నారు. కనీసం ఎనిమిదేండ్ల కాలంలో మేనిఫెస్టోలో పెట్టిన నిరుద్యోగ కల్పన హామీ ఒక్కటి కూడా అమలు చేసిన పాపాన



పోలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి రూ. 5000 హామీ మర్చిపోయి యువతను కులాల పేరుతో మతాల పేరుతో మతోన్మాదం నింపుతూ చెడుదారులు పట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన హామీలను నెరవేర్చాలని యువతను పోరాటాల్లోకి మల్లించడం కోసం జరిగే ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, కవుడే సురేష్, సహాయ కార్యదర్శులు ఎండి ఖయ్యుం, చెన్న రాజేష్ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అయ్యప్ప స్వామి పుట్టిన నక్షత్రం, ఉత్తరా నక్షత్రం పురస్కరించుకొని



మంగళవారం పట్టణంలోని రైల్వే గేట్ ఆవరణలో, శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి నిర్మాణ కమిటీ అధ్యక్షులు మొరిగాడి. వెంకటేష్ , గురుస్వాములు ఎలుగల చంద్ర మౌళి, కిషన్, మంగళంపల్లి నాగరాజు, మల్ రెడ్డి నరసింహ రెడ్డి, ములుగు బద్రీనాథ్, బెల్దె కాశి ,సిద్దులు, బండ శ్రీనివాస్, సీసా ప్రవీణ్, మంగళవారపు శ్రీనివాస్, లక్ష్మణ్, నరేష్, నవీన్, రవి పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బద్దం రామకృష్ణారెడ్డి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్నగుడి, ముత్యాలమ్మ గుడికి బీజేపీ జిల్లా నాయకులు సిఎన్ రెడ్డి రూ.25000 వేల విరాళం మంగళవారంఅందజేశారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ ఆవుల బిక్షపతి, కార్యదర్శి మెరుగు ప్రమోద్ కుమార్, జినుకల మల్లయ్య, చిలకమర్రి రామాచారి బోగారం రాందాస్, బైకాన్ మల్లేశం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షకు మద్దతు తెలిపిన గోద శ్రీరాములు

నవతెలంగాణ - రాజాపేట



రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మంగళవారం సిపిఐ జిల్లా నాయకులు గోదా శ్రీరాములు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఇది దీక్ష మంగళహార నాటికి 266 రోజుకు చేరింది . ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన రఘునాథపురం మండల డిమాండ్ ను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు భౌగోళికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అర్హతలు అన్నీ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెక్కవెంకటేశం. రాజపేటమండల కార్యదర్శి చిగుల్లలింగం యం.డి.దస్తగిరి., రాజేష్,రచ్చనర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎంపీపీ,జెడ్పీటీసీ మద్దతు

నవతెలంగాణ - రాజాపేట

మండలకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు మంగళవారం సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని, జెడ్పీ చమకుల గోపాల్ గౌడ్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ,జాల సర్పంచ్ మధుసూధన్ రెడ్డి , రేణిగుంట సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి , ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ , టిఆర్ఎస్ నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్ ,జూకంటి బాలస్వామి , జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసిన వెలువర్తి బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వలిగొండ రూరల్



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని వెలువర్తి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం గ్రామాభివృద్ధి పనుల కోసం కలిశారు. గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అన్ని పనులు పూర్తయ్యేలాగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసల అన్న మేరీ శౌరి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం గుడి చైర్మన్ నానమాల ఉప్పలయ్య, పాల సెంటర్ చైర్మన్ బూడిద పాపయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గట్టు పాపయ్య, మండల్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కూచిమల్ల సుధాకర్, మండల్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్ యూత్ అధ్యక్షులు మల్లం నరేష్ , వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకులపై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని దుప్పల్లి గ్రామ పరిధిలో శ్రీ సాయి వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్ యాజమాన్యం మే డే సందర్భంగా కార్మికులకు సెలవు ఇవ్వకుండా, జెండా ఎగర వేయడానికి వెళ్లిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పై దాడి చేశారు.ఈ దాడిని సీపీఐ మండల సమితి ఖండిస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ అన్నారు. మంగళవారం ఆ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ సాయి వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్ ముందు మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులకై పోరాటం చేస్తున్న కమ్యూనిస్టు వామపక్ష పార్టీలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి కట్ల యాదగిరి, బలికే మొగులయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుద్దాల సాయికుమార్ ఎర్ర కిరణ్, నార్కట్పల్లి మచ్చగిరి, పారుపల్లి నరసింహ, తాలూకా యాదగిరి పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా యాదగిరి

నవతెలంగాణ- రామన్నపేట



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన గడ్డం యాదగిరిని నియమిస్తూ ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరు వెంకటేష్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం యాదగిరి తో మాట్లాడుతూ ఎస్సీ 57 ఉపకులాల ప్రజల హక్కుల సాధన కోసం, సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- రామన్నపేట

ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించే బీఎస్పీ రాష్ట్రస్థాయి బహిరంగసభ పోస్టర్ను మంగళవారం మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ బహిరంగ సభకు బీఎస్పీ జాతీయ అధినేత్రి బెహన్ జీ కుమారి మాయావతి ముఖ్య అతిథిగా రానున్నారని సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, రామన్నపేట మండలం అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టు రమేష్, జనంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వంగాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

పంచాయతీ రాజు. గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పట్టణ నిరుద్యోగ యువతీ యువకులకు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానించడం సంస్థ నిర్వహిస్తున్న కోర్సులు టైలరింగ్ ఎంబ్రాయిడరీ జర్దోజీ కీళ్ల బ్యాగ్స్ మేకింగ్ ఆరు నెలలు కాల పరిమితి ఎనిమిదవ తరగతిపాస్. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి . సర్టిఫికెట్స్ ఈ నెల 8ఉదయం 10 గంటలకు సంస్థలో హాజరు కావాలని స్వామి రామానందా తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ లక్ష్మీ కోరారు..ఫోన్ నెంబర్ 91 33908000. 9133908111 సంప్రదించాలని కోరారు.

## ఉపాధి చూపిన మన ఆపద్బాంధవులు ఫౌండేషన్

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల రజిత భర్త చంద్రంతో ఇటీవల మృతి చెందడంతో జీవనోపాధి లేకుండా పోయింది. దీంతో మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ మూడవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం వరికుప్పల రజిత జీవనోపాధి కోసం పికో ఫాల్స్ కుట్టుమిషన్ తోపాటు 25 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు నీలం శేఖర్ మాట్లాడుతూ 950 మంది సభ్యులతో ఉన్న ఫౌండేషన్ ఈ మూడు సంవత్సరాల కాలంలో 30 లక్షల రూపాయలతో నాలుగు వేల పైచిలుకు కుటుంబాలకు సహకారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు ,సభ్యులు లవణం ఉపేందర్, రాధారపు సైదులు, పాపని జయప్రకాష్, ఏనుగు రామ్ రెడ్డి, లింగారెడ్డి, తెల్ల ప్రసాద్, ముత్తయ్య, వైశాలి, జాహ్నవి, సౌందర్య, రాములమ్మ పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పబ్బు స్వామి గౌడ్ తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యారు. తక్షణ సహాయం కింద వైద్య ఖర్చు నిమిత్తం కల్లుగీత కార్పరేషన్ నుండి మంజూరైన రూ.15 వేల చెక్కును బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ యాదయ్య మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ కే ఎస్ జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణమ్మ, సొసైటి అధ్యక్షులు కూనూరు సుదర్శన్, ఉపాధ్యక్షులు బందారపు గోపాల్, మాజీ అధ్యక్షులు కూనూరు రాజయ్య, కూనూరు వెంకటేశం, బంగారు అంజయ్య, ముత్తమ్మ శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్





అపరిచితుల వ్యక్తుల పట్ల ఆలేరు పట్టణ ,మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు ఎస్సై ఎండి. ఇద్రీస్ అలీ అన్నారు. ఆలేరు పట్టణంలో అదనపు ఎస్.ఐ. వెంకట శ్రీనివాస్ తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో ఆలేరు పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలను అప్రమత్త పరచేందుకు ప్రజా ప్రతినిధులు డప్పు చాటింపు వేయించాలని కోరారు. రాత్రి వేళలో గ్రామ యువకుల చేత గస్తీ నిర్వహించుకునేలా చూడాలని, వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు పగటివేళలో వివిధ వస్తువుల అమ్ముతూ , తాళాలు ఉన్న ఇళ్లలో చొరబడేఎందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. ఇటీవల మధ్యకాలంలో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. పట్టణంలో, గ్రామాలలో ఇతర ప్రాంతాలకు రేణుక ఎల్లమ్మ ,మల్లన్న పండగకి వెళ్లేవారు ,ఇళ్లలో విలువైన వస్తువులు నగదు ఉంచుకోవద్దని, వెంట తీసుకువెళ్లాలని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణంలోని వివిధ వార్డులు, మండలంలోని వివిధ గ్రామాలు స్వీయ రక్షణలో ఉంటాయన్నారు. పది సీసీ కెమెరాలు తగ్గకుండా ఆయా వార్డులు, కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనుమానాస్పద, అపరిచిత వ్యక్తుల పట్ల పట్టణంలో స్థానిక పోలీస్ ల కి , 100 కాల్స్ కి, గ్రామాలలో, విపిఓ గ్రామ పోలీస్ కి సమాచారం అందించాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు.పోలీసులకు సహకరించాలని కోరారు.

## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షునిగా ధనంజయ్య

నవతెలంగాణ- భువనగిరిరూరల్



పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షునిగా చిరందాసు ధనంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ఎన్నికల పద్మశాలి సంఘం అధ్యక్షులు రామ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం దీప్తి హోటల్ లో జరిగిన పద్మశాలి సంఘం ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పద్మశాలి సంఘం యొక్క సభ్యత్వాలు నమోదుచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు గోశికె యాదగిరి , అప్పం శ్రీనివాస్ రావు , వేముల బాలరాజు , మచ్చ సుధాకర్ రావు , గంజి. శ్రీనివాస్ జిల్లా , పట్టణ పద్మశాలి నాయకులు భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి , మాజీ అధ్యక్షులు చించు నాగభూషణం , జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ , కట్కం వెంకటేష్ , అల్లె బిక్షపతి , తడక వెంకటేష్ , చిక్క నర్సింహ , గోశికె స్వామి , కర్నాటి పాండు , గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## 'ఐలయ్య ఖబర్దార్'

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు అభివృద్ధి ప్రదాత ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఖబర్దార్ బీర్ల ఐలయ్య అని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అర్థరహిత విమర్శలు బీర్ల ఐలయ్య మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొటగిరి జయమ్మ, నాయకులు మల్లికార్జున్, ఉపేందర్, మధు, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.